క్లుప్తంగా

నిత్యావసరాల అందజేత



నిత్యావసర సరుకులు అందిస్తున్న బ్యాంక్ ఆఫ్ బరోడా ఉద్యోగులు

పాలకొల్లు సెంట్రల్: బ్యాంక్ ఆఫ్ బరోడా ఖాతాదారులకు విశేష సేవలందిస్తూ ఉన్నత సేవలందించే బ్యాంక్‌గా ఖాతాదారుల్లో ఎంతో గుర్తింపు పొందడం జరుగుతుందని బ్యాంక్ మేనేజర్ పి.బ్రిజేష్ తెలిపారు. గురువారం బ్యాంక్ ఆఫ్ బరోడా 116వ వార్షికోత్సవం సందర్భంగా రేచల్ ఆర్గనైజేషన్ సంస్థకు నిత్యావసరాలు అందజేశారు. ఖాతాదారుల సేవలతో పాటు కార్పొరేట్ సామాజిక బాధ్యతగా సామాజిక సేవా కార్యక్రమాలు కూడా అందిస్తున్నామన్నారు.

తహసీల్దార్‌కు వీఆర్‌ఏల వినతి



తహసీల్దార్ జి.అనితకుమారికి వినత పత్రం ఇస్తున్న వీఆర్‌ఏలు

మొగల్తూరు: ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయలని కోరుతూ మండల వీఆర్ఏలు గురువారం తహసీల్దార్ జి.అనితాకుమారికి వినతిపత్రం అందించారు. రాష్ట్ర రెవెన్యూ సహాయకుల సంఘం ఇచ్చిన పిలుపు మేరకు రెండు రోజుల నిరసనను చేపట్టారు. ఈ సందర్భంగా వీఆర్‌ఏల సంఘం అధ్యక్షుడు కోటిపల్లి వేణు మాట్లాడుతూ వీఆర్‌ఏలకు పేస్కేల్ అమలు చేయాలని, నామినీలుగా విధులు నిర్వహిస్తున్న వారిని వీఆర్‌ఏలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. తహసీల్దార్‌కు వినతిప్రతం అందించిన వారిలో చంటి బాబు, గణేష్,వెలిది కృష్ణ, ప్రసాద్, సత్యనారాయణ తదితరులున్నారు.

పునర్విభజన హామీలు నెరవేర్చాలి



విలేకరులతో మాట్లాడుతున్న చీకటమిల్లి మంగరాజు

పాలకొల్లు అర్బన్: రాష్ట్ర పునర్విభజనలో భాగంగా కేంద్రం రాష్ట్రానికి ఇచ్చిన హామీలన్నీ తక్షణం నెరవేర్చాలని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సెల్ విజిలెన్స్ అండ్ మానటరింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ చీకటమిల్లి మంగరాజు డిమాండ్ చేశారు. పాలకొల్లు గాంధీబొమ్మల సెంటర్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలన్నారు. ప్రత్యేక ప్యాకేజీని పాచిపోయిన లడ్డుతో పోల్చిన పవన్‌కల్యాణ్ ప్రస్తుతం టీడీపీ, బీజేపీలకు పొత్తు కల్పాలని మధ్యవర్తిత్వం చేయడం ఎంతవరకు సమంజం? అని మంగరాజు ప్రశ్నించారు. సమావేశంలో మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు బొందా మోహనరావు, జిల్లా నాయకులు కోట రత్నం రాజు, వీరవల్లి సునీల్, అరిగెల సత్తిరాజు, కాటిక సురేష్ పాల్గొన్నారు.

తాళం వేసి ఉన్న ఇంట్లో బంగారు నగల చోరీ



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

పాలకొల్లు సెంట్రల్: తాళం వేసిఉన్న ఇంటిలో దొంగలు పడి సుమారు 25 కాసులు బంగారు నగలు చోరి చేశారు. గురువారం బాధితులు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక 12వ వార్డు ముచ్చర్లవారి తోటలో ఉపాధ్యాయులు మంచెం వేణుగోపాల్, రాజ్యలక్ష్మి దంపతులు నివాసం ఉంటున్నారు. గుంపర్రులో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న వేణుగోపాల్ గురువారం విధులకు హాజరయ్యారు. భార్య రాజ్యలక్ష్మి తమ కుమార్తెకు కళాశాలలో ఫీజు చెల్లించడానికి సెలవు పెట్టి భీమవరం వెళ్లారు. మధ్యాహ్నం ఇంటికి వచ్చి చూసేసరికి తాళం పగులగొట్టి ఉంది. దీంతో లోపలకి వెళ్లి చూడగా బీరువాలో ఉన్న సుమారు 25 కాసుల బంగారు వస్తువులు చోరీకి గురైనట్లు గుర్తించారు. వెండి వస్తువులు మాత్రం అన్ని అలానే ఉన్నాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు వచ్చి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. బంగారు నగలు తీసుకునే సరికి ఇంటి యజమాని కారు శబ్దం విని వెనుక నుంచి తలుపు తీసుకుని పారిపోయి ఉంటాడని అంచనా వేశారు. నరసాపురం డీఎస్పీ మనోహరాచారి, సీసీఎస్ డీఎస్పీ పైడేశ్వరరావు, పట్టణ, రూరల్ సీఐలు దారావత్తు రాంబాబు, కొండవీటి శ్రీనివాసరావు, క్లూస్ టీం సంఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

గ్రామాల్లో నిర్మాణాల జోరు

- 'గడపగడపకు'లో సమస్యల పరిష్కారం దిశగా అడుగులు
- వేగంగా రోడ్లు, డ్రెయిన్‌ల నిర్మాణం



ఆచంట వేమవరంలో నిర్మిస్తున్న సీసీ రోడ్డు వద్ద నాయకులు

పెనుగొండ: పెనుగొండ: ఆచంట నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చకచకా కొనసాగుతున్నాయి. ముఖ్యంగా డ్రెయినేజీ, రహదారుల నిర్మాణాలపై మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు దృష్టి సారించడంతో ఆచంట, పెనుగొండ మండలాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి చకచకా పూర్తి చేస్తున్నారు. దీనిలో భాగంగా పెనుగొండ అంబేడ్కర్ నగర్ కాలనీలో రూ.13 లక్షలతో చేపట్టిన డ్రెయినేజీ నిర్మాణం తుది దశకు చేరుకొంది. దీంతో దశాబ్ద కాలంగా మురికి కూపంగా మారిన కాలనీకి మోక్షం కలుగుతుంది. గడపగడపకూ లో భాగంగా ప్రతీ సచివాలయానికి రూ.20 లక్షలు నిధులు మంజూరు కావడంతో పెనుగొండ శివారు జిలం చెరువులో రూ.15 లక్షలతో రహదారి నిర్మాణం చేపట్టారు. సీసీ నిర్మాణ పనులను ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు (పెద్ద), వైస్ ఎంపీపీ పాలపర్తి సుబ్రహ్మణ్యం, పంచాయతీ సభ్యుడు చాముండేశ్వరరావు తదితరులు గురువారం పర్యవేక్షించారు.

ఆచంట మండలంలో..

ఆచంట వేమవరంలో రెండు సచివాలయాల పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా రూ.40లక్షల నిధులు మంజూరు కావడంతో గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగా గురువారం సీసీ రహదారి నిర్మాణం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ జక్కంశెట్టి చంటి, వీవర్స్ సొసైటీ అధ్యక్షుడు అందే నాగబసవన్న, వైఎస్సార్ సీపీ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఆచంట పంచాయతీ పరిధిలో రావిగుంట–బాలంవారి పాలెంలో రహదారి పూర్తిగా అధ్వానంగా మారడంతో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు ఆదేశాల మేరకు జీఎస్‌పీతో రహదారి నిర్మాణానికి గురువారం శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ కోట సరోజినీ వెంకటేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు పెచ్చెట్టి సత్యనారాయణ, అడ్డాల పెద్దిరాజు, కేత చంద్రమ్మ సుబ్బారావు, నెక్కంటి రామలింగేశ్వరరావు, కడలి ముత్యాలరావు, కోళ్ల రాజారావు, శీలం గురుమూర్తి, పెచ్చెట్టి రామారావు, దిగమర్తి కృష్ణమోహన్, అడ్డాల సూర్యప్రసాద్, మండే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



పెనుగొండ అంబేడ్కర్ కాలనీలో డ్రెయిన్ నిర్మిస్తున్న దృశ్యం



పెనుగొండ జిలంచెరువులో రూ.15 లక్షల గడపగడపకు నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు



బాలంవారి పాలెంలో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

వలంటీర్లు కరోనా వారియర్లు..



సిద్ధాంతంలో కరోనా ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న వలంటీరు డి.ప్రసాద్(ఫైల్)

వలంటీర్లకు వందనం

పెనుగొండ: ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేయడమే కాకుండా, కరోనా వంటి మహమ్మారి వ్యాప్తి చేయకుండా వలంటీర్లు కట్టడిలో ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహించి ప్రశంసలు పొందారు. సిద్ధాంతంలో కోవిడ్ వ్యాప్తి చెందడంతో రెడ్ జోన్ ప్రకటించి ఎవరూ జోన్‌లో ప్రవేశించకుండా కట్టడి చేయడంలో సిద్ధాంతం వలంటీరు డి.ప్రసాద్ అధికారుల ప్రశంసలను అందుకొన్నారు.ప్రజల అభినందనలు సైతం అందుకున్నారు.

ప్రాణాలు పణంగా పెట్టి నిలిచాం

కోవిడ్ కట్టడికి ప్రాణాలు పణంగా పెట్టి రెడ్ జోన్ల పరిధిలో సేవలు అందించాం. ప్రజలకు బాసటగా నిలిచాం. సంక్షేమ పథకాలే కాదు, ఆపదలోనూ అండగా ఉన్నాం.

– డి.ప్రసాద్, వలంటీరు సిద్ధాంతం

జగనన్న సురక్షను వినియోగించుకోవాలి

చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు



మొగల్తూరు: కాళీపట్నం పడమరలో ధ్రువీకరణ పత్రాలను అందిస్తున్న చీఫ్‌విప్ ప్రసాదరాజు



యలమంచిలి: బూరుగుపల్లిలో లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్

మొగల్తూరు: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు కోరారు. గురువారం మండలంలోని కాళీపట్నం పడమర, రామన్నపాలెం 2 సచివాలయాల పరిధిలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు పైసా ఖర్చు లేకుండా 11 రకాల ధ్రువీకరణ పత్రాలను అందిస్తున్నామన్నారు. కాళీపట్నం పడమరలో 1011, రామన్నపాలెం 2 సచివాలయ పరిధిలో 1151 ధ్రువీకరణ పత్రాలను దరఖాస్తుదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1400 కుటుంబాలు ఉన్న కాళీపట్నం గ్రామంలో సుమారు రూ.10 కోట్లతో అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. నరసాపురం నియోజకవర్గంలో దర్బరేవు భూముల సమస్య పరిష్కరించినట్లుగానే కాళీపట్నం జమీందారి భూములు సమస్యను త్వరలో పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కవురు సావిత్రి, బందెల ఏలీషా, వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు, కవురు సీతామహాలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు ఆకన దుర్గ, అయితం ధనలక్ష్మి, సొసైటీ చైర్మన్‌లు దొంగ నాగముని, మొటుపల్లి రాంభాస్కరరావు, నాయకులు కర్రి ఏసుబాబు, ఆండ్రాజు చల్లారావు, జక్కంశెట్టి ఏడుకొండలు పాల్గొన్నారు.

నరసాపురంలో..

నరసాపురం రూరల్: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు, సేవలు అందించేందుకే జగనన్న సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టామని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. గురువారం నరసాపురం మండలం పెదమైనవానిలంక, వేములదీవివెస్ట్, పట్టణంలోని 16, 17వార్డులకు సంబంధించి గాంధీనగర్‌లలో జరిగిన గ్రామ సచివాలయాల వద్ద జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అర్హులైన వారందరికీ కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అందించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ, వైస్ చైర్మన్ కొత్తపల్లి నాని, కౌన్సిలర్‌లు జయరాజ్‌సింగ్, షేక్ యాకుబ్‌బీబీ, జెడ్పీటీసీ సభ్యుడు బొక్కా రాధాకృష్ణ, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్‌నాయుడు, సర్పంచ్‌లు కొల్లాటి కనకదుర్గ, ఒడుగు ఏసుబాబు, నాయకులు తిరుమాని నాగరాజు, తిరుమాని తాతారావు, కొల్లాటి నాగరాజు, వడుగు హేమంత్, చామకూరి నాగేశ్వరరావు, మామిడిశెట్టి శ్రీను, మైలాబత్తుల శ్రీను పాలొన్నారు.

యలమంచిలిలో..

యలమంచిలి: పేదరిక నిర్మూలనే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్సీ, వైఎస్సార్‌సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి కవురు శ్రీనివాస్ అన్నారు. కంచుస్తంభంపాలెం, బూరుగుపల్లి గ్రామాల్లో గురువారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమాల్లో ఆయన పాల్గొని లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందించారు. బూరుగుపల్లి గ్రామ సచివాలయం వద్ద ఆయన మాట్లాడుతూ బూరుగుపల్లి గ్రామంలో విద్యుత్ సమస్య పరిష్కారానికి రూ.12.60 లక్షలు, బూరుగుపల్లి పంచాయతీ మట్టవానిచెరువులో డ్రయిన్స్ నిర్మాణానికి రూ.40 లక్షలు మంజూరు చేసినట్లు ఆయన వివరించారు. వారం రోజుల్లో పనులు ప్రారంభించి ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చేస్తానని శ్రీనివాస్ చెప్పారు. మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, ఎంపీపీ రావూరి వెంకటరమణ (బుజ్జి), కంచుస్తంభంపాలెం, బూరుగుపల్లి సర్పంచ్‌లు ఆకుల సూరిబాబు, చెల్లింకుల లక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు కడలి వెంకట సుబ్బలక్ష్మి, వైస్ ఎంపీపీ కొప్పాడి శ్రీనుబాబు, సచివాలయ మండల కన్వీనర్ ఓదూరి భాస్కరరావు, బూరుగుపల్లి ఉప సర్పంచ్ బోనం బాబి, పార్టీ నాయకులు బోనం బులివెంకన్న, పెంటపాటి నూకరాజు, చెల్లింకుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

పెనుమదంలో..

పోడూరు: రాష్ట్రంలో గడపగడపకు సంక్షేమ పథకాలు ఇచ్చిన ఘనత సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిదే నని ఎమ్మెల్సీ, పాలకొల్లు నియోజకవర్గ ఇంఛార్జి కవురు శ్రీనివాస్ అన్నారు. పెనుమదం గ్రామంలో సచివాలయం–1 పరిధిలో గురువారం నిర్వహించిన 'జగనన్న సురక్ష' కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు ధృవపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సబ్బితి సుమంగళి, మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి చిలువూరి కుమార దత్తాత్రయవర్మ, సొసైటీ ఛైర్మన్ కొఠ్రపాటి వీరాస్వామి, సర్పంచ్ తానేటి బాబూరావు, ఉప సర్పంచ్ పితాని చిన్నా, ఎంపీటీసీ సభ్యుడు చుట్టుగుల్ల ఆంజనేయులు, జేసీఎస్ కన్వీనర్ బళ్ల రాజశేఖర్, మండల ఇన్‌చార్జి కలిదిండి గణపతిరాజు, గ్రామకమిటీ అధ్యక్షుడు గెద్దాడ ఏసు, ఏపీ హౌసింగ్‌కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు పాల్గొన్నారు.

పాలకొల్లులో..

పాలకొల్లు అర్బన్: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అమలు చేయడం వల్ల 11 రకాల ధ్రువీకరణ పత్రాలు పొందడం లబ్ధిదారులకు సులభతరమైందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ అన్నారు. పాలకొల్లు మండలం సగంచెరువులో గురువారం నిర్వహించిన గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. మూడేళ్లు నిండిన బాలబాలికలను ఆధార్, ఆరోగ్యశ్రీ కార్డుల్లో నమోదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా 650 మందికి 11 రకాల ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. సర్పంచ్‌లు కడలి నాగమణి, మండెల పావని, జెడ్పీటీసీ సభ్యుడు నడపన గోవిందరాజుల నాయుడు, మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, మండల పరిషత్ మాజీ ప్రతిపక్ష నేత చిట్టూరి ఏడుకొండలు, దిగమర్రు సర్పంచ్ రాపాక నగేష్ కరుణాకర్, పార్టీ మండల కన్వీనర్ ఎం మైఖేల్‌రాజు, మండెల నాని, దేనబోయిన అయ్యప్ప పాల్గొన్నారు.

తిల్లపూడిలో...

తిల్లపూడిలో జరిగిన జగనన్న సురక్షా గ్రామ సభలో ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, జెడ్పీటీసీ సభ్యుడు నడపన గోవిందరాజుల నాయుడు, సర్పంచ్ నడపన శ్రీనివాసరావు, ఎంపీడీవో సంగాని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొని లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలు అందజేశారు. అలాగే భగ్గేశ్వరంలో జరిగిన జగనన్న సురక్షా గ్రామ సభలో మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, మండల పరిషత్ మాజీ ప్రతిపక్షనేత చిట్టూరి ఏడుకొండలు, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు శిద్ధాని మహేష్‌కుమార్, ఏడీఏ అడ్డాల పార్వతి, పలు శాఖల అధికారులు పాల్గొని 553 మంది లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

రూ.4.30 కోట్లతో రహదారి నిర్మాణ పనులు



రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న చీఫ్‌విప్ ప్రసాదరాజు

నరసాపురం రూరల్: రహదారుల నిర్మాణానికి అధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు పేర్కొన్నారు. మండలంలోని పెదమైనవానిలంక గ్రామంలో రూ.4.30కోట్ల నిధులతో నిర్మించనున్న బియ్యపుతిప్ప గ్రామం నుంచి వేములదీవి, చినమైనవానిలంక, పెదమైనవానిలంక, మోళ్లపర్రు సముద్రతీరం వరకూ వెళ్లే సుమారు 12 కిలోమీటర్లమేర రహదారి (ప్రత్యేక మరమ్మతులు) నిర్మాణ పనులకు ఆయన గురువారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీరప్రాంత గ్రామాలను అనుసంధానం చేసే ఈ రహదారిని అభివృద్ధి చేయడం వల్ల ప్రజలకు చాలా మేలు జరుగుతుందన్నారు. సారవ నుండి కరింశెట్టివారిపాలెం వరకూ ఉన్న రహదారి ప్రత్యేక మరమ్మతులకు కూడా టెండర్లు పిలిచి ఉన్నామని త్వరలో ఆ పనులు కూడా ప్రారంభిస్తామన్నారు. రానున్న రోజుల్లో పశ్చిమ గోదావరి జాతీయ రహదారిని అనుసంధానం చేస్తూ ఈ ఆర్అండ్‌బీ రహదారి వెళుతుందని ప్రసాదరాజు వివరించారు. ఈ ఏడాది నరసాపురం నియోజకవర్గంలో రూ.70కోట్ల నిధులతో 12 ఆర్ అండ్‌బీ రహదారులు నిర్మిస్తున్నామని. నియోజకవర్గంలోని రహదారుల అభివృద్ధికి ఎక్కువ నిధులు మంజూరు చేసుకుని పనులు సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తామని ప్రభుత్వ చీఫ్‌విప్ ప్రసాదరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జడ్పీటీసీ బొక్కా రాధాకృష్ణ, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్‌నాయుడు, ఆర్అండ్‌బీ డీఈ జీవీఎస్ కిరణ్ కుమార్, ఏఈ నిక్కీక్రజ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

పాలకొల్లు సెంట్రల్: పాలకొల్లు, అడవిపాలెం సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మతులు నిమిత్తం శుక్రవారం పట్టణంలో విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్లు నరసాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి.సురేష్ కుమార్ తెలిపారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకూ విద్యుత్ నిలుపుదల చేయనున్నారు. పట్టణంలో శంభునిపేట, బ్రాడీపేట, లక్ష్మీనగర్, మార్కు పేట, పెనుమదం రోడ్డు, సాయి ఐశ్వర్య నగర్, బంగారు వారి చెరువు గట్టు, బ్రాడీపేట బైపాస్ రోడ్డు, మెయిన్ రోడ్డు, పోస్టాఫీస్, మఠం వీధి, కోడిగట్టు, బార్గవినగర్, వరిధనం రోజ్లు, సుబ్బారాయుడు గుడి, అచ్చుగట్లపాలెం, మండలం ప్రాంతంలో ఉల్లంపర్రు, జిన్నూరు. మేడపాడు, కొంతేరు, దిగమర్రు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్లు తెలిపారు. వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలన్నారు.

పాలకొల్లులో..

పాలకొల్లు అర్బన్: మండలంలోని లంకలకోడేరు 33/11కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌లో లంకలకోడేరు ఫీడర్‌పై మరమ్మతుల కారణంగా శుక్రవారం లంకలకోడేరులో విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఎలక్ట్రికల్ డివిజనల్ ఇంజనీర్ బి.సురేష్‌కుమార్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు కరెంట్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాం



పెనుగొండ: గోదావరి వరద నీటిలో నడిచి వెళుతున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకొనే ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మాత్రమేనని ప్రజల్లో ఉన్న నమ్మకమే శ్రీరామరక్షగా నిలుస్తుందని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. గురువారం పెనుగొండ మండలం ములపర్రు, ఇలపర్రుల్లోనూ ఆచంట మండలం అయోధ్యలంకలోనూ నిర్వహించిన జగనన్న సురక్షలో పాల్గొని ధ్రువీకరణ పత్రాలు అందించారు. అలాగే గోదావరి వరథ ఉధృతి ఎక్కువగా ఉన్నా మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు గురువారం అయోధ్యలంకలోని జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొనడానికి గోదావరి నీటిలో నడిచి వెళ్లారు. కార్యక్రమంలో ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు(పెద్ద), జడ్పీటీసీ పోదూరి గోవర్ధన, మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు దండు పద్మావతి, సర్పంచ్‌లు మర్రే రాజేశ్వరి ప్రసాద్, కడలి కృష్ణవేణి వెంకటరెడ్డి, వుమెన్స్ కార్పొరేషన్ డైరక్టరు బొక్కా అరుణ, ఎంపీటీసీ సభ్యులు పడపట్ల పద్మనాగేశ్వరి, చిన్నం ఏడుకొండలు, కంచుస్తంభం శ్రీను, గుడాల శ్రీను, సొసైటీ అధ్యక్షులు యాండ్ర వెంకటేశ్వర్లు, యాండ్ర మంగా దేవి, మండల ఉపాధ్యక్షుడు పులిదిండి వెంకటేశ్వర్లు, మానుకొండ సత్యనారాయణ, డి.బాబూరావు పాల్గొన్నారు.

పెనుమంట్రలో..

పెనుమంట్ర: అనుక్షణం ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధికే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తమన పడుతున్నారని మాజీ మంత్రి, జిల్లాపార్టీ అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. గురువారం పెనుమంట్ర–2 సచివాలయ పరిధిలోని వెలగలవారిపాలెం గ్రామ పంచాయతీలలో ఆయా గ్రామ సర్పంచ్‌లు తాడిపర్తి ప్రియాంక, వెలగల సుగుణ అధ్యక్షతన జగనన్న సురక్ష గ్రామ సభలు జరిగాయి. ఈ కార్యక్రమాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రంగనాథరాజు మాట్లాడుతూ తాను అత్తిలి ఎమ్మెల్యేగా ఉన్నకాలంలో దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పెనుమంట్రలో స్వయంగా ఇచ్చిన పట్టాలను కూడా తారుమారు చేసి టీడీపీ నాయకులు అమ్ముకున్నారని ఆయన విమర్శించారు. పెనుమంట్రలో నాడు 17 ఎకరాలు భూమి కొనుగోలు చేసి, అర్హత ఉన్న లబ్ధిదారులందరికీ ఆనాడు పట్టాలు ఇచ్చామన్నారు. కార్యక్రమంలో పెనుగొండ ఏఎంసీ చైర్‌పర్సన్ వెలగల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణి, ఎంపీపీ కర్రి వెంకట నారాయణరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు తాడి రాజారెడ్డి, కొవ్వూరి వేణుమాధవ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు మాండ్రు శాంత కుమారి, గండి రామారావు పాల్గొన్నారు.

రైతులకు మరిన్ని సేవలందించేందుకు కృషి

నరసాపురం రూరల్: వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏయంసీ) ద్వారా రైతులకు మరిన్ని సేవలందించేందుకు కృషి చేస్తామని ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ అన్నారు. గురువారం నరసాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ సాధారణ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ కార్యాలయంలో సుమారు కోటి రూపాయలతో నిర్మిస్తున్న వ్యవసాయ ల్యాబరేటరీ (ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్) సేవలో త్వరలో వినియోగంలోకి రానున్నాయన్నారు. దాదాపు ల్యాబ్ నిర్మాణం పూర్తయ్యిందన్నారు. ఈ ల్యాబ్ ద్వారా విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల నాణ్యతను పరీక్షించు కోవచ్చునన్నారు. అలాగే గ్రామాల్లో పుంతరహదారుల నిర్మాణాలకు సంబంధించి పలువురు సభ్యులు చైర్మన్ దృష్టికి తీసుకురాగా ఎమ్మెల్యే సహకారంతో ప్రాధాన్యతా క్రమంలో అవసరమైన ర హదారులను గుర్తించి పనులు చేపడదామన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఇన్‌చార్జి సెక్రటరీ జీఎంకే ప్రసాద్ అజెండాలో ప్రవేశ పెట్టిన ఆదాయ, వ్యయాలను సభలో చదివి వినిపించారు. గత సమావేశంలో చేసుకున్న తీర్మానాలను వాటి పురోభివృద్ధిని కూడా కార్యదర్శి వివరించారు.

కార్యక్రమంలో వ్యవసాయశాఖ ఏడీ ఈదా అనిల్ కుమారి మాట్లాడుతూ వరిసాగు చేసే రైతులు పంట దిగుబడి అనంతరం మిల్లర్లకు అమ్మే క్రమంలో గింజ ముక్కలు అవ్వకుండా ఉండే రకాలైన ఎంటీయూ1061,1064 రకాలను సాగు చేసుకోవాలని సూచించారు. చౌడు ప్రాంతాల్లోని రైతులయితే ఎంసీఎం రకాలను సాగు చేయాలన్నారు. సార్వా నారుమడులు వేసిన రైతులకు ఎరువులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. నరసాపురం నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రసాదరాజు చొరవతో రైతు భరోసా కేంద్రాలు అత్యధిక శాతంలో పూర్తి కావడంతో అన్ని ఆర్బీకేల వద్ద రైతులకు పుష్కలంగా సేవలు అందుతున్నాయన్నారు. కౌలురైతు గుర్తింపు కార్డులను ప్రతీ కౌలుదారు తమ రైతులతో మాట్లాడి వీఆర్వో ద్వారా ధ్రువీకరణ పత్రం పొందితే తమ ఆ యజమానితో పాటుగా సాగు చేసే బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనార్టీలకు చెందిన రైతులకు కూడా రైతు భరోసా వర్తిస్తుందన్నారు. కార్యక్రమంలో ఏయంసీ వైస్‌చైర్మన్ కటికల సూర్యారావు, నడపన వరలక్ష్మి, కొప్పినీడి చత్రపతి శివాజీ, బాలం మల్లేశ్వరరావు, ఒడుగు ఈశ్వరి పాల్గొన్నారు.